ప్రజాశక్తి
మంగళవారం 27 ఫిబ్రవరి 2024
5
అనంతపురం

కాంగ్రెస్‌లో జోష్

ప్రజలకు అభివాదం చేస్తున్న వైఎస్.షర్మిల

ప్రసంగిస్తున్న మల్లికార్జున ఖర్గే

- 'అనంత' సభ విజయవంతం
- వేలాదిగా తరలొచ్చిన కాంగ్రెస్ శ్రేణులు
- ప్రతి కుటుంబానికీ నెలకు రూ.5 వేలు గ్యారెంటీ హామీ
- ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే
- హాజరైన పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల, సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు శ్రీనివాసరావు, రామకృష్ణ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని అనంతపురం జిల్లా నుంచి ప్రారంభించింది. తొలి ప్రచార సభకు ఎఐసిసి (అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు) మల్లికార్జున ఖర్గే హాజరయ్యారు. ఇండియా వేదికలోనున్న సిపిఎం, సిపిఐ నుంచి ఆ రాష్ట్ర కార్యదర్శులు వి.శ్రీనివాసరావు, కె.రామకృష్ణలు పాల్గొన్నారు. ముఖ్యనేతలంతా ఈ సభకు వస్తుండటంతో జిల్లాతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కాంగ్రెస్ అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలొచ్చారు. అనంతపురం నగరంలోని జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ఈ సభకు వేలాదిగా జనం రావడంతో కాంగ్రెస్ పార్టీ నేతల్లో కొత్త జోష్ కనిపించింది. అదే సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి నెలకు ఐదు వేల రూపాయలు ఇందిరమ్మ అభయం పేరుతో గ్యారెంటీ ఇస్తామని మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. ఈ హామీ ప్రకటించగానే బహిరంగ సభలో ఉన్న జనం అంతా కరతాల ధ్వనులతో అభినందనలు తెలిపారు. మల్లికార్జున ఖర్గే కన్నడ, ఇంగ్లీషు, హిందీ భాషల్లో ప్రసంగించగా, దాన్ని సిడబ్ల్యుసి సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి తెలుగులోకి అనువదించారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ప్రసంగిస్తున్న సమయంలో సభలో ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో ఎపి వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణిక్యం ఠాకూర్, సిడబ్ల్యుసీ సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి, మాజీ కేంద్ర మంత్రి పల్లం రాజు, జెడి శీలం, మాజీ పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్, గిడుగు రుద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు హాజరైన కాంగ్రెస్, నాయకులు

కార్పొరేట్‌కు దేశ సంపద : ఖర్గే

కేంద్రంలో అధికారంలోనున్న బిజెపి దేశంలో ప్రజా సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతోందని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. దేశంలో కాంగ్రెసు బలహీనంగా ఉందని ఆరోపించే మోడీ, తమ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎందుకు కొనుగోలు చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను చూసి మోడీ భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. అందుకే నిరంతరం రాహుల్, సోనియాగాంధీతో పాటు తనను విమర్శిస్తుంటారని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీనైనా బిజెపి పూర్తి చేసిందాని ప్రశ్నించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తూనే నల్లధనమంతా తెచ్చి ప్రజల ఖాతాల్లో రూ.15 లక్షలు జమచేస్తామని హామీనిచ్చిందన్నారు. అది ఇప్పటికైనా అమలైందా అన్నారు. విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయకున్నా రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేనలు వంగివంగి దండాలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇక్కడ బిజెపి అంటే బాబు, జగన్, పవన్‌కళ్యాణ్ అన్న చందంగా మారిందన్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. పేద ప్రజలకు అండ కాంగ్రెస్ పార్టీన అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెసు, వామపక్షాలను గెలపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బిజెపిని ప్రశ్నించలేని వైసిపి, టిడిపి
ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల

కేంద్రంలోని బిజెపి 2104లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకున్నా ప్రశ్నించలేని స్థితిలో రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు వైసిపి, టిడిపి ఉన్నాయని ఎపి పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల విమర్శించారు. ప్రత్యేక హోదా రాలేదు... రైతులకు మద్దతు ధరను ఇవ్వలేదన్నారు. టిడిపి, వైసిసి పార్టీలు అధికారంలో ఉన్న సమయంలో కేంద్రంపై పోరాటం చేసి ఉంటే సాధించుకునే అవకాశం ఉండేదన్నారు. రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తానని, ప్రకృతి వైపరిత్యాల సమయంలో పంటనష్టపోతే రైతులను ఆదుకునేందుకు నాలుగు వేల కోట్లతో మరో నిధిని ఏర్పాటు చేస్తానని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు హామీనిచ్చారని గుర్తు చేశారు. ఈ ఐదేళ్లలో ఎందుకు అమలు చేయలేదో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రానికి అన్యాయం చేసే పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు.

మతతత్వ బిజెపిని గద్దె దించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజల మధ్య మతచిచ్చురాజేసి రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్న బిజెపి వచ్చే ఎన్నికల్లో గద్దెదించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్‌ను అటో..ఇటో తేల్చబోయే ఎన్నికలు త్వరలో జరగబోతున్నాయని చెప్పారు. ఈ ఎన్నికల్లో మతత్వ బిజెపిని గద్దె దించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇండియా వేదిక బిజెపికి సమాధి కట్టడానికి సిద్ధమైందన్నారు. విభజన హామీలను అమలు చేయని బిజెపి, దానికి మద్దతుగా నిలిచిన వైసిపి, టిడిపి, జనసేనలను ఇంటికి పంపాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు.

దేశం,రాష్ట్రంలో నియంత పాలన

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

దేశం, రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. అక్కడా...ఇక్కడా రెండు ప్రభుత్వాలు కూడా పోలసులను అడ్డం పెట్టుకుని పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. 10 ఏళ్ల మోదీ పాలనలో చెప్పుకోవడానికే ఏమీ లేదన్నారు. మతతత్వం, దేవాలయ రాజకీయాలే ఉన్నాయన్నారు. రైతులు ఢిల్లీలో పోరాటానికి వెళ్తుంట రోడ్లలో మేకులు గుచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. అభివృద్ధిని విస్మరించి మతత్వంతో ముందుకొస్తున్న బిజెపికి, దానికి మద్దతుగా రాష్ట్రంలో నిలిచిన టిడిపి, వైసిపి, జనసేనలను ఓడించాలని పిలుపునిచ్చారు.

పేదలకు అండగా కాంగ్రెస్

ఎన్.రఘువీరారెడ్డి, సిడబ్ల్యూసి సభ్యుడు

కాంగ్రెస్ పేదల పార్టీ అని సిడబ్ల్యూసి సభ్యుడు ఎన్.రఘువీరారెడ్డి తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందన్నారు. పేదలు, విద్యార్థులు, రైతులు, కార్మికులు, ప్రజలు సుభిక్ష్యంగా ఉండాలంటే కాంగ్రెస్ కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో అనంతపురం జిల్లా నుంచే ఉపాధి హామీ పథకాన్ని నాడు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ ప్రారంభించారని గుర్తు చేశారు. ఇదే గడ్డ నుంచే పేద కుటుంబానికి రూ.5 వేల పంపిణి పథకం ప్రకటించడం చారిత్రాత్మకం అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదటి సంతకం ఆ పథకంపైనే ఉంటుందన్నారు.

మద్దతు ధరల చట్టం చేయాల్సిందే

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రైతులను ఆదుకునేందుకు పంటకు కనీస మద్దతు ధర చట్టం చేయాల్సిందే అని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు డిమాండ్ చేశారు. దేశ రైతులు, కార్మికులకు నష్టదాయకంగా ఉన్న డబ్ల్యూటిఒ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అనంతపురంలో సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. టవర్‌క్లాక్ సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించే పంటలకు డాక్టర్ ఎంఎస్. స్వామినాథన్ సిఫార్సుల మేరకు ప్రకారం పంటలకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలన్నారు. రైతుల రుణాలు మాఫీ చేయాలని కోరారు. విద్యుత్ రంగ సంస్కరణలు అన్నింటినీ నిలిపేయాలన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అమలు చేయాలన్నారు. సమగ్ర పంటల బీమా అమలు చేయాలన్నారు. 2021లో మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన చారిత్రాత్మక రైతు ఉద్యమం సందర్భంగా రైతాంగానికి ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ప్రస్తుతం పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రైతులు ఫిబ్రవరి 13 నుండి ఢిల్లీలో ఉద్యమం చేపట్టారన్నారు. రైతుల ఉద్యమాన్ని అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం అత్యంత క్రూరంగా వ్యవహరిస్తుండడం బాధాకరం అన్నారు. పోలీసుల జరిపిన రబ్బర్ బుల్లెట్ల దాడిలో పంజాబ్‌కు చెందిన యువ రైతు శుభకరణ్ సింగ్ మరణించడం విచాకరం అన్నారు. రైతులపై బిజెపి చేస్తున్న దమనకాండను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఎఐటియుసి నాయకులు వెంకటనారాయణ, ముత్తుజ, రాజేష్ గౌడ్, కృష్ణుడు, శ్రీనివాసులు, మున్సిపల్ యూనియన్ నాయకులు నాగభూషణం, ఎటిఎం నాగరాజు, లక్ష్మీనారాయణ, ఆదినారాయణ పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలతో వెళ్తున్న వాహనం బోల్తా

- 25 మందికి గాయాలు, ఐదుగురి పరిస్థితి విషమం

ప్రమాదంలో గాయపడిన కూలీలు

అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కూలీలతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఉరవకొండ

అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణ శివారులోని గుంతకల్లు రోడ్డులో సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వ్యవసాయ కూలీలతో వెళుతున్న బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో 25 మంది కూలీలు గాయపడ్డారు. వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. బాధితులు తెలిపిన మేరకు ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... వజ్రకరూరు మండల కేంద్రం ఎస్సీ కాలనీ నుంచి మిరప పంట కోత నిమిత్తం 40 కూలీలతో బొలేరో వాహనం పాల్తూరుకు బయల్దేరింది. వాహనం ఉరవకొండ పట్టణ శివారులోని చాకలి వంక వద్దకు రాగానే ముందుటైరు పగిలిపోయింది. దీంతో వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో వాహనంలో ఉన్న 25 మంది గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించారు.

కూలీలకు మెరుగైన వైద్యచికిత్సలు అందించాలి
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

అనంతపురం కలెక్టరేట్: వజ్రకరూరు మండలం పాల్తూరు వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించి ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గాయపడి అనంతపురం సర్వజన ఆసుత్రిలో చికిత్స పొందుతూ కూలీలను సిపిఎం నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మిరప కోత కూలి పనులకు వెళ్తున్న బొలేరో వాహనం బోల్తా పడి 40 మంది కూలీలు గాయపడడం విచారకరం అన్నారు. జిల్లాలో కరువు పరిస్థితుల వల్ల గ్రామాల్లో పనులు లేక కూలీలు ఇతర ప్రాంతాలకు పనుల కోసం వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. రూ.200 కూలి కోసం వజ్రకరూరు నుంచి విడపనకల్ మండలం పాల్తూరు గ్రామానికి కూలీలు వెళ్తున్నారంటే గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఇరుకైన వాహనాల్లో ఎక్కువ మంది కూలీలు పనుల కోసం వెళ్లడం, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు పెద్ద సంఖ్యలో పేదలు ప్రాణాలు కోల్పోవడం, గాయపడడం లాంటి ఘటనలు జరుగుతుండడం అత్యంత విచాకరం అన్నారు. గ్రామీణ ఉపాధి పనులకు కేంద్రం నిధుల ఇవ్వకుండా కోత కోస్తోందన్నారు. దీనిని ప్రశ్నించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. ఉరవకొండ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యవసాయ కూలీలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. గాయపడిన ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప ఎం.బాలరంగయ్య, నగర కార్యదర్శులు ఆర్‌వి.నాయుడు, రామిరెడ్డి, నగర నాయకులు ప్రకాష్, వలీ బాబు, సురేష్, జీవ, రాజు తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి తదితరులు

రూ.10.8 కోట్లతో గుత్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి

ప్రజాశక్తి-గుత్తి

గుత్తి ఆర్‌ఎస్‌లోని రైల్వే స్టేషన్ అభివద్ధికి పిఎం నరేంద్ర మోడీ సోమవారం వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. అమత్ రైల్వే స్టేషన్ల పథకం కింద గుత్తి స్టేషన్లో రూ.10.8 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. బుకింగ్ కార్యాలయం, ప్లాట్ ఫారాల పెంపు, విశ్రాంతి భవనాల పునర్ నిర్మాణం పనులు చేయనున్నారు. నూతనంగా స్టేషన్ భవనాన్నీ ఆధునీకరించనున్నారు. ప్రధాని వర్చువల్‌గా ఈ పనులను ప్రారంభించగా రైల్వే స్టేషన్ నుంచి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.మధుసూదన్ గుప్తా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ డివిజనల్ ఇంజనీర్ సంజీవ్ కుమార్, సీనియర్ డిఎంఇ రమేష్, స్టేషన్ మేనేజర్ ఎ.సురేష్ బాబు, ఐఒడబ్ల్యు నాగేశ్వర్ నాయక్, బుకింగ్ సూపర్‌వైజర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినులు చేసిన డాన్సులు, ఎస్పీ బాలసుబ్రమణ్యం కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లికార్జునరావు, ఉపాధ్యక్షుడు జ్ఞానేశ్వరన్ పాడిన పాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబీ, వైస్ ఛైర్‌పర్సన్ బి.వరలక్ష్మి, గుత్తి, పామిడి ఎంపిపిలు జి.విశాలాక్షి, బోగాతి మురళీమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలి

సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఆసుపత్రిలో పర్యటించి పలువార్డులను సిపిఎం నాయకులు పరిశీలించారు. ఇందులో భాగంగా ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఆసుపత్రిలో అన్నిరకాల వైద్య నిపుణులు లేని కారణంగా పేదలు ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. నిరుపయోగంగా రూముల్లో ఉన్న బెడ్లను ఉపయోగించాలని, రక్షిత తాగునీరు అందించాలని, కొత్త భవనంలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో అన్ని వ్యాధులకు సంబంధించిన శాస్త్ర చికిత్స వైద్యులను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఎవరో దాతలు ఇచ్చిన బెడ్స్‌ను కూడా ఉపయోగించుకోకుండా నిరుపయోగంగా స్టోరూంలో పెట్టడం సూపరింటెండెంట్ నిర్లక్ష్యానికి నిదర్శనన్నారు. వెంటనే అన్నివార్డుల్లో కొత్త బెడ్లు వేయాలన్నారు. పెరిగిన ఆసుపత్రి విస్తీర్ణం అనుగుణంగా బెడ్ల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతినిత్యం చుట్టుపక్కల గ్రామాల నుంచి వందల సంఖ్యలో రోగులు ఆసుపత్రికి వస్తుంటారని అందుకు అనుగుణంగా ఆసుపత్రి శుభ్రతకు పారిశుధ్య కార్మికుల సంఖ్యను కూడా పెంచాలన్నారు. అనంతరం ఆయా సమస్యలు పరిష్కరించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యవర్గ సభ్యులు దాసరి శ్రీనివాసులు, మారుతీప్రసాద్, సాకే నాగరాజు, జగ్గలి రమేష్, కమిటీ సభ్యులు సునీల్, రామునాయక్, సురేంద్ర, అబ్దుల్లా, మస్తాన్, ఖాదర్‌బాషా, మల్లికార్జున, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ సరిహద్దులో రైతులపై కాల్పులు బాధాకరం

ఎపి వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్

ప్రజాశక్తి-శింగనమల

ఆందోళన చేస్తున్న వ్య.కా.సం నాయకులు

పంటలకు కనీస మద్దతు ధరల చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ హర్యానా, ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న రైతులపై పోలీసులు కాల్పులు జరిపి రైతు మృతికి కారణమైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఎపి వ్య.కా.సం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీ సరిహద్దుల్లో కాల్పులు జరిపి యువరైతు మరణానికి కారణమైన హర్యానా పోలీసులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎంఎస్ స్వామినాథన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధరల చట్టం తీసుకురావాలని, రైతుల రుణాలు మాఫీ చేయాలని, విద్యుత్ రంగ సంస్కరణలను నిలిపివేయాలని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, సమగ్ర పంటల బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2021లో మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన చారిత్రాత్మక రైతు ఉద్యమం సందర్భంగా రైతాంగానికి ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ మరోసారి పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రైతులు ఫిబ్రవరి 13 నుంచి ఢిల్లీలో ఉద్యమం చేపట్టారన్నారు. వీరి ఆందోళనపై పోలీసులు ఉక్కపాదం మోపడం బాధాకరమన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయడంతోపాటు కార్మికుల హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి సంవత్సరంలో 200రోజులు పనిదినాలు కల్పించి రోజుకు రూ.600 కూలి పడేలా చూడాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్య.కా.సం నాయకులు సుంకన్న, రామకృష్ణ, కుళ్లాయప్ప, కొండారెడ్డి, శ్రీనివాసులు, రమేష్, నవీన్, చిన్న కుళ్లాయప్ప, సూరి, ఓబిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం సమగ్రాభివృద్ధే లక్ష్యం

అందరినీ కలుపుకుని విజయం సాధిస్తా
టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రజలు తనకు అవకాశం ఇస్తే అత్యంత వెనుకబడ్డ కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు స్పష్టం చేశారు. సోమవారం అనంతపురంలోని ఎస్.ఆర్ గ్రాండ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తొలిత తనకు కళ్యాణదుర్గం అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన టిడిపి అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. అంతేగాకుండా నాయకులందరినీ కలుపుకుపోయి ఎన్నికల్లో అద్భుత విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. కళ్యాణదుర్గం ప్రాంతం అనాదిగా అభివృద్ధికి ఆమడదూరంలో ఉందన్నారు. ఎన్నికల్లో తాను విజయం సాధించడం ద్వారా తాగు, సాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి, రవాణా రంగాలను ప్రజల ముంగిటకు తీసుకొస్తానన్నారు. త్వరలో గ్రామగ్రామానికీ, ప్రతి ఇంటి గడపకూ వెళ్తానన్నారు. ప్రతి ఓటర్‌నూ కలిసి మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను వివరిస్తానన్నారు. ఈనెల 29వ తేదీ 10 గంటల నుంచి కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రతి ఒక్కరూ తనకు సహకరిస్తారన్న నమ్మకం ఉందన్నారు.

మృతదేహం పూడ్చివేత అడ్డగింత

వెల్లుట్లలో ఉద్రిక్తత

ప్రజాశక్తి-పుట్లూరు

మండల పరిధిలోని వెల్లుట్ల గ్రామంలో శ్మశానవాటిక స్థలం విషయం మరోసారి ఉద్రిక్తతలకు దారితీసింది. మరణించిన వ్యక్తిని పూడ్చేందుకు వెళ్లగా ఆ స్థలం తనదంటూ అక్కడ పూడ్చేందుకు వీల్లేదని అదేగ్రామానికి చెందిన వ్యక్తి అడ్డుకున్నారు. దీంతో అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. అధికారులు, గ్రామస్తులు తెలిపిన మేరకు ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. వెల్లుట్ల గ్రామంలో పూర్వం నుంచి శ్మశానవాటిక ఉంది. గ్రామస్తులు ఇక్కడే మృతదేహాలను ఖననం చేసేవారు. ఇటీవల ఆ స్థలం తమదంటూ అదే గ్రామానికి చెందిన వ్యక్తి దానిని స్వాధీనం చేసుకున్నారు. అప్పటి నుంచి శ్మశానవాటిక స్థలంకు సంబంధించిన వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం గ్రామానికి చెందిన ఆదెప్ప అనే వ్యక్తి మరణించాడు. ఈయన్ను పూడ్చేందుకు కుటుంబ సభ్యులు మృతదేహాన్ని శ్మశనవాటిక వద్దకు తీసుకెళ్లారు. స్థలంలో పూడ్చేందుకు వీల్లేదంటూ దానిని స్వాధీనం చేసుకున్న వ్యక్తి అడ్డుపడ్డారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎంతసేపటికీ మృతదేహాన్ని పూడ్చేందుకు ఒప్పుకోకపోవడంతో గ్రామస్తులు, బంధువులు ఆంబులెన్స్‌లో మృతదేహాన్ని అనంతపురం కలెక్టరేట్‌కు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ విషయం తెలుసుకున్న సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ హేమాద్రిలు నార్పల క్రాస్ వద్ద ఆంబులెన్స్‌ను అడ్డుకున్నారు. మృతదేహాన్ని గ్రామంలోని శ్మశానవాటిలోనే పూడ్చేలా న్యాయం చేస్తామని సిఐ వారికి తెలియజేసి అక్కడి నుంచి ఎల్లుట్ల గ్రామానికి తీసుకువచ్చారు. అక్కడికి రాగానే శ్మశాన వాటిక స్థలం తమదని చెబుతున్న వ్యక్తి పోలీసులతో వాదనకు దిగారు. తన స్థలంలో పూడ్చనిచ్చేది లేదని తెలిపారు. దీంతో సిఐ విషయాన్ని ఆర్డీవో వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఘటనా స్థలానికి చేరుకుని అక్కడున్న వారితో మాట్లాడారు. ప్రస్తుతానికి స్థలం చుట్టూ హద్దులు ఏర్పాటు చేయించి మృతదేహాన్ని అక్కడే పూడ్పించారు. దీంతో సమస్య తాత్కాలికంగా సద్దుమణిగింది. అయితే గ్రామంలో శ్మశానవాటికకు సంబంధించిన సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలంటూ గ్రామస్తులు ఆర్డీవోను కోరారు. దీనిపై సమగ్ర విచారణ చేసి న్యాయం చేస్తామంటూ ఆయన హామీ ఇచ్చారు.

ఇంటి పేరులో పార్పు

చింతకుంట (CHINTHAKUNTA) లక్ష్మి ప్రసూన (పూర్వపు పేరు) తండ్రి:చింతకుంట గజ్జలరెడ్డి, డోర్ నెం:28-4-851, శారధా నగర్, మధురా నగర్, అనంతపురం టౌన్ అనంతపురం జిల్లా. ఆంధ్రప్రదేశ్ పిన్ కోడ్515001. నా ఇంటి పేరులో చింతకుంట (CHINTHAKUNTA) లక్ష్మి ప్రసూన (పూర్వపు పేరు) ను చింతకుంట (CHINTAKUNTA) లక్ష్మి ప్రసూన (ప్రస్తుత పేరు) గ మార్చుకుంటున్నాను. ఇక మీద అన్ని వ్యవహారములకు నా పేరు చింతకుంట(CHINTAKUNTA) లక్ష్మి ప్రసూన గా వ్యవహారించబడును.

చింతకుంట లక్ష్మి ప్రసూన

In The Court of The Prl. District Judge, Ananthapuramu.

O.S. No: 94/2018

Between:
Meharoon Bee and another ...**Plaintiffs**
And
Khayyum Basha and others ...**Defendants**

Notice To Defendant No:5,6 and 7

D5: Mahaboob Bee W/o Jeelan Basha R/of Near Peerla Devuni Temple, Nadimi Vanka, 5th road, Ananthapuramu.
D6: Rameeja Bee W/o Habeeb, R/of Vidapanakal Village & Mandal, Ananthapuramu Dist.
D7: Rabhiyya W/o Eliyaz, R/of Near Peerla Devuni Temple, Nadimi Vanka, 5th road, Ananthapuramu.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 29-02-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
P.GOPAL RAO, ADVOCATE,
ANANTHAPURAMU.CELL:9849429739

In The Court of The Addl. Senior Civil Judge, Ananthapuramu.

I.P. No: 92/2022

Between:
K.Rambhupal Naidu and another ...**Petitioners**
And
S.Fakruddin and another ...**Respondants**

Notice To Respondant No:1

R1: Shaik Fakruddin S/o Late Khasim Sab, Garladinne Village & Mandal, Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో 1వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తము 05-03-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
G.SREENIVAS KUMAR, ADVOCATE,
ANANTHAPURAMU.CELL:99848188729

In The Court of The Prl. District Judge, Ananthapuramu

G.W.O.P. No: 13/2024

(In the Matter of obtaining Permission to Sell The Property of Minors Kamarthi Mokshitha Saranya and Kamarthi Rohitarjun)

Between:
Kamarthi Chandrakala W/o Late Kamarthi Chandra Sekhar R/of D.No:12-3-274, Sai Nagar main Road, Ananthapuramu. ...**Petitioner**
And
Nil ...**Respondants**

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా పై నెంబరు కేసులో మైనర్లు అయిన Kamarthi Mokshitha Saranya and Kamarthi Rohitarjun లకు సంబంధించిన ఆస్తిని అమ్ముటకు పై కోర్టులో అర్జీదారురాలు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరి కేసు 04/03/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు ఎవరికైన ఎటువంటి ఆక్షేపణలున్నచో స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేని యెడల పై కేసు అర్జీదారురాలు పరంగా తీర్మానింతురని తెల్పడమైనది.

SCHEDULE

Property situated within the R.D of Anantapuramu and S.R.D of Anantapuramu within the Anantapuramu village Polam, Anantapuramu Municipal Corporation Limits Anantapuramu Govt.Dry, Sy.No:237-2B, A.C:1-73 Paiki A.C:0.24 Paiki A.C:0.05 1/2 Cents or 0.022 Hrs, Plot No:3, Bounded By:East:Plot No:4, West:40 Feet Road, North:60 Feet Road, South:Plot No:6

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
N.R.K.MOHAN, ADVOCATE,
ANANTHAPURAMU.CELL:9440787100

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, ANANTAPURAMU.

(In tha matter of obtainig permission to for accing the EPF amount on behalf of miner chaild A.Mohammad Shabaz)

G.W.O.P. No. 8 /2024

Between:
A.Shamshad Begum W/o Late Athar Baba Fakruddin, Muslim, aged 42 years, D.No:11-1-928, Krupananda Nagar, Ananthapuramu Town & District. ...**Petitioner**
AND
To Whom So Ever it May Concern ...**Respondents**

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పై నెంబరు కేసులో మైనరు బాలుడు అయిన ఎ.మొహమ్మద్ షాబ్రాజ్ తరుపున వారి తల్లిగారు అయిన ఎ.షంషాద్ బేగం గారు మైనరు బాలుడు యొక్క EPF Amount మొత్తంను స్వీకరించడానికి పై కోర్టులో అర్జీ దాఖలు చేసియున్నారు. సదరి కేసు 15/03/2024 వ తేది నాటికి వాయిదా వేసినారు. కావున ఆ రోజు ఉదయం 10:30 గంటలకు ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు అర్జీ దారురాలు పరంగా తీర్మాణం చేయబడును అని తెలియజేయడమైనది.

షెడ్యూలు

Employees Provident Fund Organigation bearing Number ID:375170000001021 and Name is Athar Baba Fakruddin. Having Grand Total (Employee Share, Employer Share and Pension Contribution) Rs:1,6,6,380/- + 60,603/- + 62,946/- Total Rs:2,89,929/- (rupees two lalksh eighty nine thousend nine hundred and twenty nine only) Office Situated at Kadapa.

(By order of the court)
R.BALAJI NAIK,
Advocate, Anantapuramu.
Cell:9032780175

పల్స్ పోలియోపై శిక్షణ

ఉరవకొండలో అవగాహన కల్పిస్తున్న వైద్యులు

ఉరవకొండ : మార్చి 2, 4, 5వ తేదీలో చేపట్టబోయే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంపై మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వెంకటేష్‌నాయక్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 14 పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి కేంద్రంలో 4 సభ్యుల బృందం చుక్కలు వేయాలన్నారు. 3న కేంద్రంలో, 4, 5వ తేదీల్లో ఇంటింటా తిరిగి చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్‌ఎండి.షఫీ, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, సిహెచ్‌ఓలు భవానీ, భారతి, హిమబిందు, నాగసురేఖ, రూప, ఏఎన్‌ఎంలు పద్మావతి, కోమల, అనూషా, లలిత, సలీమా, సీఓ.భగవాన్‌దాస్, తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిణి గౌతమి మార్చి 3న మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 45 కేంద్రాల్లో కేటాయించిన సభ్యులకు పల్స్ పోలియో నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మంజుల, దిలీప్, పద్మావతి, ఎంపిడిఒ కార్యాలయ ఎఒ బాబాఫక్రుద్దీన్, సీహెచ్‌ఓ లోకనాథ్, ఆరోగ్య విస్తరణాధికారి నాగేశ్వరయ్య, పిహెచ్‌ఎన్ అరుణ, సూపర్‌వైజర్లు విశ్వనాథ్, సూర్యకళ, గాయత్రి, అంగన్వాడీ సూపర్‌వైజర్ జ్యోతి, ఏఎన్‌ఎంలు, మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, మగ ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సమిష్టిగా పని చేసి సమరశంఖం పూరిద్దాం

ప్రజాశక్తి-అనంతపురం

సమావేశంలో మాట్లాడుతున్న జనసేన అర్బన్ ఇన్‌ఛార్జి టి.సి.వరుణ్

జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు టిడిపి నాయకులతో కలిసి సమష్టిగా పని చేసి సమరశంఖాన్ని పూరిద్దామని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి టి.సి.వరుణ్ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని పలు డివిజన్ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పవన్‌కళ్యాణ్ సిద్ధాంతాలను తీసుకెళ్లడంతోపాటు జనసేన-టిడిపి ఉమ్మడి కార్యాచరణతో ముందుకెళ్లాలన్నారు. ముఖ్యంగా స్థానికుల సమస్యలను తెలుసుకుని వారికి అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా కార్యదర్శులు కిరణ్‌కుమార్, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శి హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌పిలతో 'మెట్టు' ఎలా సమావేశం నిర్వహిస్తారు..: 'కాలవ'

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం వైసిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తన ఇంటి వద్ద మెప్మా రిసోర్స్‌పర్సన్‌లతో సోమవారం ఏహోదాలో సమావేశం నిర్వహించారని టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. పట్టణంలోని మెప్మా విభాగంలో సేవలందిస్తున్న ఆర్‌పిలను బలవంతంగా మెట్టు గోవిందరెడ్డి ఇంటికి పిలిపించుకున్నారని ఆరోపించారు. అతనికి పార్టీ పదవి తప్ప ప్రభుత్వంలో ఎలాంటి అధికారిక హోదా లేదన్నారు. కేవలం అధికార పార్టీలో ఉన్నందువల్లే 'మెట్టు'కు అధికారులు జీ హుజూర్ అంటున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇలాంటి సమావేశాలు నిర్వహించడం అధికార దుర్వినియోగమే అవుతుందన్నారు. దీనిపై తాము ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. మెట్టు సమావేశంపై సంబంధిత అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నాయీబ్రాహ్మణుల అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి-ఉరవకొండ

భూమిపూజ చేస్తున్న వైసిపి యువజన విభాగం జోనల్ ఇన్‌ఛార్జి వై.ప్రణయ్‌రెడ్డి

నాయీబ్రాహ్మణులను అనిరంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని వైసిపి యువజన విభాగం జోనల్ ఇన్‌ఛార్జి వై.ప్రణయ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉరవకొండ హమాలీకాలనీ ఎదురుగా నాయీబ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న త్యాగరాజ మందిరం (కమ్యూనిటీ హాల్)కు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి తాము అన్నివిధాలా కృషి చేస్తామన్నారు. సిఎం జగన్ అధికారంలోకి వచ్చాక కులం పేరుతో దూషించకుండా ప్రత్యేక జీఓను కూడా తీసుకొచ్చారన్నారు. అంతేగాక రాష్ట్రంలోని అన్ని ఆలయ కమిటీల్లో నాయీబ్రాహ్మణులకు చోటు కల్పించారని గుర్తు చేశారు. అంతకుముందు పట్టణంలోని 1వ వార్డులో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌కాంత్, అధ్యక్షుడు భీమరాజ్, గౌరవాధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు హనుమంతు, కోశాధికారి శుభాష్, సెక్రటరీ కృష్ణమూర్తి, జాయింట్ సెక్రటరీ రవి శంకర్, సంఘం పెద్దలు రవీంద్ర, మల్లికార్జున, నాగరాజు, కిషోర్, ప్రకాష్, సభ్యులు నెరిమెట్ల మల్లేష్, ఓబుళపతి పాల్గొన్నారు.

ఐఎంఎల్ డిపో కార్మికుల నిరసన

నిరసన తెలుపుతున్న కార్మికులు

అనంతపురం : ఎగుమతి కూలీల రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఐఎంఎల్ డిపో కార్మికులు సోమవారం స్థానిక డిపో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఎండీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎల్ డిపో హమాలీ యునియన్ రాష్ట్ర నాయకులు నాగార్జున, తిరుపాల్, తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కులు పంపిణీ

గుత్తి : మండలంలోని మాముడూరు గ్రామానికి చెందిన కండ్లపల్లి నాగార్జున, కండ్లపల్లి చిన్న తిప్పయ్య రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో వారి కుటుంబాలకు మంజూరైన వైఎస్‌ఆర్ బీమా చెక్కులను ఎమ్మెల్యే వై.వెంకట రామిరెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఈమేరకు సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మృతుడు కండ్లపల్లి నాగార్జున భార్య జయమ్మకు రూ.5లక్షలు, కండ్లపల్లి చిన్నతిప్పయ్య భార్య లక్ష్మీదేవికి రూ.5లక్షల చెక్కులను అందజేశారు. చెక్కులు తీసుకున్న వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యవసాయ శాఖ డైరీ ఆవిష్కరణ

అనంతపురం : జిల్లా వ్యవసాయ శాఖ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్-2024 డైరిని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి యు.ఉమామహేశ్వరమ్మ సోమవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, రాజేంద్రప్రసాద్, కార్యవర్గ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'కాలవ'కు అభినందనలు

కాలవ శ్రీనివాసులును సన్మానిస్తున్న నాయకులు

అనంతపురం కలెక్టరేట్ : రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కాలువ శ్రీనివాసులును ఖరారు చేయడంతో పలువురు టిడిపి నాయకులు సోమవారం అభినందనలు తెలిపారు. ఇందులో భాగంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మీనరసింహులు, టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య, కొయ్యగూర పెద్దన్న, నారాయణస్వామి, రాము, తదితరులు పాల్గొన్నారు.

పాతపెన్షన్ విధానాన్ని మేనిఫెస్టోలో చేర్చాలి

రాజకీయ పార్టీల ప్రతినిధులకు యుటిఎఫ్ నేతల వినతులు

ప్రజాశక్తి-గుంతకల్లు

టిడిపి కార్యాలయంలో నాయకులకు వినతిపత్రంసమర్పిస్తున్న యుటిఎఫ్ నేతలు

రాబోయే ఎన్నికల్లో తమ పార్టీలు ప్రకటించబోయే మేనిఫెస్టోల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామనే హామీని మేనిఫెస్టోలో చేర్చే విధంగా రాష్ట్ర నాయకత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు యుటిఎఫ్ నాయకులు విన్నవించారు. ఈమేరకు సోమవారం పట్టణంలో వైసిపి మండల అధ్యక్షులు మోహన్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఆనంద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దౌల్తాపురం ప్రభాకర్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త వాసగిరి మణికంఠకు యుటిఎఫ్ గుంతకల్లు జోన్ నాయకులు కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తమ పార్టీలు ప్రకటించబోయే మేనిఫెస్టోలో ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరిస్తూ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం చేసే విధంగా ప్రకటించాలని కోరారు. ఏ రాజకీయ పార్టీ అయితే పాతపెన్షన్ పునరుద్ధరిస్తామని హామీ ఇస్తుందో వారికే రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ 'ఓట్ ఫర్ ఓపిఎస్' అనే నినాదం ద్వారా మద్దతు పలుకుతామన్నారు. ఇందుకు ఆయా పార్టీల నాయకులు స్పందిస్తూ ఖచ్చితంగా ఉద్యోగుల న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారం కోసం తమ పార్టీలు ఎప్పుడూ ముందుంటాయన్నారు. పాతపెన్షన్ పునరుద్ధరణకు చర్యలు తీసుకునే విధంగా రాష్ట్ర నాయకత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి రాఘవేంద్ర, అర్బన్ శాఖ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు రమేష్, ట్రెజరర్ యల్లన్న, జిల్లా కౌన్సిలర్ శంకరయ్య, రూరల్ శాఖ ప్రధాన కార్యదర్శి కల్పన, వజ్రకరూరు మండల అధ్యక్షులు పావన మురళి, వెంకటేష్, చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

కూలీల కుటుంబాలకు రూ.5లక్షలు నష్టపరిహారం చెల్లించాలి

వ్యకాసం, సిపిఎం నాయకుల డిమాండ్

ప్రజాశక్తి-ఉరవకొండ/గుంతకల్లు

విలేకరులతో మాట్లాడుతున్న వ్యకాసం, సిపిఎం నాయకులు

వజ్రకరూరు నుంచి పాల్తూరు గ్రామానికి వట్టి మిరపకాయలు కోయడానికి బొలేరోలో వెళ్తూ ప్రమాదానికి గురైన కూలీలకు ఒక్కొక్కరికి రూ.5లక్షల పరిహారం చెల్లించడంతోపాటు మెరుగైన వైద్యం అందించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని హంపిరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో సుమారుగా 5 లక్షల మంది వ్యవసాయ కూలీలు తమ చేతికష్టం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారన్నారు. గ్రామాల్లో చేతినిండా పనులు లేక, పనికి తగ్గ వేతనం రాక ఇతర ప్రాంతాలు, పట్టణాలకు వలసలు వెళ్తున్నారన్నారు. కూలి పనులకు ఆటోలు, బొలేరో వంటి వాహనాల్లో ప్రయాణిస్తూ మృత్యువాత పడుతున్నారన్నారు. దీంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ఇందులో భాగంగానే సోమవారం వజ్రకరూరు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు పనులకు వెళ్తూ ప్రమాదానికి గురయ్యారన్నారు. ప్రమాదంలో గాయపడిన వారందరికీ మెరుగైన వైద్యం అందించి ఒక్కొక్క కుటుంబానికి రూ.5లక్షల నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, దాసరి.శ్రీనివాసులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

తప్పులు అధికారులవి.. తిట్లు వాల్వ్ ఆపరేటర్లకా..

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అధికారులతో మాట్లాడుతున్న మున్సిపల్ ఉద్యోగ, కార్మిక సంఘం నాయకులు

అధికారుల నిర్లక్ష్యంగా కారణంగా నగరంలో సక్రమంగా నీరు సరఫరా కాకపోవడంతో వాల్వ్ ఆపరేటర్లు ప్రజల నుంచి తిట్లు పడుతున్నారని మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు సోమవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కార్మికులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ ఔట్ సోర్సింగ్ కార్మికులు ఎన్నోఏళ్లుగా నగరంలో వాటర్ సప్లై విభాగంలో వాల్వ్ ఆపరేటర్లుగా పని చేస్తున్నారన్నారు. ఈనేపథ్యంలో నగరానికి మూడు మోటార్లతో అందించే నీటిని కేవలం ఒక్క మోటారు ద్వారా సరఫరా చేస్తుండటంతో నీటి సమస్య వస్తోందన్నారు. దీంతో నీటిని సరఫరా చేసేందుకు వెళ్తున్న వాల్వ్ ఆపరేటర్లను ప్రజలు దుర్భాషలాడుతున్నారన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పాలకవర్గం స్పందించి ప్రజలకు సక్రమంగా నీటిని సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కార్మిక సంఘం జిల్లా నాయకులు విఎస్.రాయుడు, నగర అధ్యక్షులు ఓబుళపతి, ప్రధాన కార్యదర్శి మురళీమోహన్, ట్రెజరర్ పోతులయ్య, ఇంజినీరింగ్ సెక్షన్ వాల్వ్ ఆపరేటర్లు, కార్మికులు పాల్గొన్నారు.

హంసవాహనంపై రంగనాథుడు

ముగిసిన బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-గుత్తి

వసంతోత్సవానికి స్వామివారిని తీసుకెళ్తున్న అర్చకులు

తొండపాడు బొలికొండ రంగనాథస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా 9వ రోజు మంగళవారం స్వామికి హంసవాహనం, వసంతోత్సవం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు పలుకూరి రవికుమార్, నిఖిల్‌వర్మ, చేతనవర్మ, ఉదయకుమార్, నవీన్‌కుమార్ మంత్రోచ్ఛరణల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత స్వామి ఉత్సవ విగ్రహాలకు పల్లకిసేవ చేసి పురవీధుల్లో ఊరేగించారు. గ్రామంలో స్వామిని దర్శించుకుని టెంకాయలు కొట్టేందుకు మహిళలు బారులుదీరారు. సాయంత్రం ఆలయ ఆవరణలో రంగనాథ స్వామికి ఊంజల్ సేవ నిర్వహించారు. అనంతరం స్వామి ఉత్సవ విగ్రహాలను జక్కలచెరువు గ్రామానికి తీసుకెళ్లగా అక్కడ భక్తులు స్వామిని వైభవంగా స్వాగతం పలికారు. స్వామి ఉత్సవ విగ్రహాలు జక్కలచెరువు గ్రామానికి తరలివెళ్లడంతో తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన ఉత్సవాలు ముగిసాయని ఆలయ ఇఒ వి.దేవదాసు తెలిపారు. సీఐ ఎం.వెంకటరామిరెడ్డి,ఎస్ఐ బి.నబిరసూల్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

హుండీ లెక్కింపుతో రూ.3.63 లక్షల ఆదాయం

రంగనాథస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన హుండీల లెక్కింపు ద్వారా రూ.3.63.905 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి వి.దేవదాసు తెలిపారు. సోమవారం ఆలయ ఆవరణలో ఉత్సవ ప్రత్యేక అధికారి డి.పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. ఈనెల 18 నుంచి 26 వరకూ హుండీల్లో భక్తులు వేసిన నగదును లెక్కించగా రూ.3.63.905 ఆదాయం లభించింది. ఈ కార్యక్రమంలో అర్చకులు పలుకూరి రవికుమార్, ఆలయ సిబ్బంది రామకృష్ణ, బాలమోహన్, తదితరులు పాల్గొన్నారు.

హంద్రీనీవాతో రాయలసీమకు నిరంతరం నీరు

వైసిపి ఐటీ జిల్లా అధ్యక్షులు వై.రాజశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా రాయలసీమకు నిరంతరం నీళ్లు తీసుకొచ్చేందుకు సిఎం జగన్ కృషి చేస్తున్నారని వైసిపి ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షులు వై.రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఉరవకొండలో వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీశైలం జలాశయం నుంచి వరద నీటిని తీసుకోవడం ద్వారా ఈ ప్రాంతానికి నమ్మకమైన సాగు, తాగునీరు అందించడానికి ఈ ప్రాజెక్టను రూపొందించినట్లు తెలిపారు. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి కృషితో హంద్రీనీవా కాలువను విస్తరించి చెరువులన్నింటికీ నీళ్ల ఇస్తున్నారన్నారు. ఇక్కడి పంటలు ఎండిపోతుంటే సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్లి హంద్రీనీవాకు నీరు వచ్చేలా చేశారన్నారు. కాలువ మొదటి దశ మల్యాల వద్ద ప్రారంభమవుతుందన్నారు. దీంతోపాటు రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు వివరించారు. రెండవ దశ చిత్తూరు జిల్లాకు సాగు, తాగునీటిని అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఐటీ వింగ్ నియోజకవర్గ అధ్యక్షుడు సత్యంరెడ్డి, పురుషోత్తం, తేజామూర్తి, తిలక్, రాంబాబు, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మృతిచెందిన శివ

పామిడి : మండలంలోని గజరాంపల్లి వద్ద 44 వ జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు... పామిడి మండలం జి.కొట్టాల గ్రామానికి చెందిన బోయ శివ (21), పామిడి మండలం నీలూరు గ్రామానికి చెందిన సురేష్ కలిసి గుత్తిలోని కాయగూరల మార్కెట్‌కు వెళ్లారు. అనంతరం తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో గజరాంపల్లి వద్ద వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొంది. వెంటనే స్థానికులు అంబులెన్స్ ద్వారా ఇద్దరినీ పామిడి ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో బోయ శివ మృతిచెందాడు. తీవ్రంగా గాపయడిన సురేష్‌ను చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం పామిడి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడికి తండ్రి, తల్లి, సోదరి, ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

హత్యకేసులో ఇద్దరికి జైలు

అనంతపురంక్రైం : జిల్లాలోని గార్లదిన్నె మండలం పెనకచెర్ల గ్రామానికి చెందిన కొత్తపల్లి కృష్ణారెడ్డి, కొత్తపల్లి చలమావతికి ఓ హత్య కేసులో మూడేళ్ల జైలుశిక్ష, చెరో రూ.10వేలు జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి జి.శ్రీనివాస మంగళవారం తీర్పును వెలువరించారు. వివరాల్లోకి వెళ్తే.. పెనకచెర్ల గ్రామానికి చెందిన పి.ఉమాదేవి, భర్త రవిశంకర్ కొత్తపల్లి కృష్ణారెడ్డి, మరి కొందరితో మాట్లాడి తమకు ఉన్న ఇంటిని రూ.2.70 లక్షలకు రిజిస్ట్రర్ ఆయకం చేయించారు. దీంతో ఇల్లును విడిపించుకోమని కొత్తపల్లి కృష్ణారెడ్డితో పాటు మిగితా ఈ కేసులోని నిందితులు రవిశంకర్‌పై బలవంతం చేశారు. ఈనేపథ్యంలో ఇల్లు విడిపంచుకోలేని రవిశంకర్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనపై 22-12-2015న గార్లదిన్నె పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ కేసును సమగ్రంగా విచారించిన అనంతపురం పిఎస్‌జె కోర్టు జడ్జి ఇద్దరికీ మూడేళ్ల జైలుశిక్ష, చెరో రూ.10వేలు జరిమానా విధిస్తూ ఇదివరకే తీర్పు చెప్పారు. అయితే దీనిపై జిల్లా కోర్టుకు అప్పీలుకు వెళ్లగా సమగ్రంగా విచారించిన జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ అదే తీర్పును వెలువరించారు. కాగా పి.పి ఆర్ హరినాథ్‌రెడ్డి, తదితరులను ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ అభినందించారు.

బీసీ కాలనీలో విద్యుత్ మోటార్ చోరీ

గుత్తి : పట్టణంలోని బీసీ కాలనీలో ఓ ఇంటి వద్ద ఉన్న విద్యుత్ మోటారు ఆదివారం రాత్రి చోరీకి గురైంది. స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగి ఠాగూర్ కృష్ణ బీసీ కాలనీలో నూతనంగా గృహం నిర్మించుకుంటున్నాడు. నిర్మాణం కోసం ఏర్పాటు చేసుకున్న రూ.50 వేలు విలువజేసే విద్యుత్ మోటార్, స్టార్టర్, కేబుల్ వైర్లు, పైపులను గుర్తుతెలియని దుండగులు అపహరించుకెళ్లారు. ఘటనపై బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

అనిల్‌కుమార్‌కు డాక్టరేట్

రాయదుర్గం : పట్టణంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న కడియాల అనిల్‌కుమార్‌కు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది. అనిల్‌కుమార్ 'అనంతపురం జిల్లా ఆర్థిక అభివృద్ధిలో చిన్న తరహా పరిశ్రమల పాత్ర' అనే అంశంపై విశ్వవిద్యాలయం ఆర్థిక శాస్త్ర విభాగం ఆచార్యులు జి.వెంకట నాయుడు పర్యవేక్షణలో పరిశోధన చేశారు. దీంతో ఆయనకు ఎస్‌కెయు డాక్టరేట్‌ను బహూకరించింది. అనిల్‌కుమార్ డాక్టరేట్ సాధించడం పట్ల ఎపి టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి టి.రామాంజినేయులు, అధ్యక్షులు టి.రామకృష్ణ, జనరల్ సెక్రటరీ ఎం.మల్లికార్జున, ఖాసీం, రమేష్, ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ, రవిచంద్ర తదితరులు అభినందనలు తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆందోళన

పెద్దపప్పూరు : మండల కేంద్రంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక సచివాలయం దగ్గర సిపిఐ, ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి చింతా పురుషోత్తం, ఎంఆర్‌పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఆదినారాయణ మాదిగ మాట్లాడుతూ పెద్దపప్పూరు గ్రామ ప్రజలు తాగునీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వస్తున్న అరకొర నీరు కూడా ఎర్రగా, మట్టితో కూడిన నీరు వస్తోందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే తాగునీటి సమస్య పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఎంఆర్‌పిఎస్ నాయకులు తలారి రామకృష్ణ, కాసెట్టి నారాయణస్వామి, దాసరి సుబ్రమ్మణ్యం, చింతా మాధవ, మంగళ ఆంజనేయులు, నాగముని, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక చికిత్సపై శిక్షణ

అనంతపురం : ఇండియన్ రెడ్‌క్రాస్, ఎస్‌ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రగతిపథం అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రాథమిక చికిత్సపై మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాథమికంగా చికిత్స ఎలా అందించి ప్రాణాపాయ స్థితి నుంచి తమను తమతోపాటు ఇతరులను కాపాడుకోవడానికి శిక్షణ తరగతులు ఉపయోగపడతాయన్నారు. ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఆర్‌ఎంపీలు, ఫ్యాక్టరీలు, కంపెనీల్లో పనిచేసే ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, కళాశాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి ఉన్న వారు మార్చి 5వ తేదీలోపు సెల్..75699 79322, 93909 82098 నెంబర్లకు ఫోన్‌లను సంప్రదించాలని కోరారు.

ఓటుహక్కు వినియోగంపై అవగాహన

అనంతపురం : శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో ఓటు హక్కు, సామాజిక బాధ్యతపై సోమవారం 4వరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిసాటి భరత్ మాట్లాడుతూ ఓటును సరైన పద్ధతిలో వినియోగంచుకోవాలన్నారు. ఓటు ద్వారా మెరుగైన సమాజాన్ని నిరించుకోవచ్చన్నారు. కావున ప్రతి ఒక్కరూ సక్రమంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కెయు ఫార్మాసూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ పి.సోమశేఖర్, ప్రోగ్రాం ఆఫీసర్ పి.సత్యసౌమ్య, తదితరులు పాల్గొన్నారు.

శివపార్వతుల కళ్యాణం

పామిడి : పట్టణంలోని భోగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శివపార్వతుల కళ్యాణం కనులవిందుగా నిర్వహించారు. ప్రతి ఏడాది మాఘమాసం మూడో సోమవారం శివపార్వతులకు కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా వేలాదిమంది భక్తుల నడుమ స్వామి, అమ్మవార్ల కళ్యాణం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో ఇఒ క్రిష్ణయ్య, ఆలయ ఛైర్మన్ మురళీధర్‌గుప్తా, టిడిపి నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి, టిడిపి అనంతపురం పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు హిమబిందు, ఆలయ సభ్యులు నారాయణమూర్తి, వెంకటరాముడు, వెంగమ్మ, అర్చకులు సోమశేఖరస్వామి, రామేశ్వరశర్మ, చంద్రమౌళి, అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-ఉరవకొండ

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పప్పుసెనగ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని విడపనకల్ మండలం వ్యవసాయ అధికారి పెన్నయ్య కోరారు. సోమవారం విడపనకల్లు మండల కేంద్రంలో గ్రామస్థాయి వ్యవసాయ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ మార్కెట్ ద్వారా పప్పుసెనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా క్వింటా రూ.5440తో కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కావున ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలుపెట్టాలని భరోసా సిబ్బందికి సూచించారు. అలాగే పీఎం కిసాన్, ఎన్‌పిసిఐ, ఇకెవైసి చేయించుకోవాలని కోరారు.